Allenburys

అలెన్‌బరీస్‌వారి పేరొందిన సరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలంలో అనలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన, యీ సరకులు, సదుపాయం యేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా సరఫరా యగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు
కాశ్మీర్
ఒకటే
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

జమున
మూలికా తైలం
పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్పాస్, చర్మ, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, మొదలగు సమస్తచర్మవ్యాధులకు మాన్పును. జమున అన్నిచోట్ల దొరకును.
పెద్ద డబ్బి 12 అణా చిన్న డబ్బి 2½ అణా
పిళ్లై కెమికల్ వర్క్సు, గుంతకల్.
కుప్రాసు ఏజంట్లు:—మెసర్సు: అలయిడ్ ట్రేడ్ యేజన్సీస్, త్యాగరాయనగరు, మద్రాసు.

ఆయుర్వేద వైద్యులకు
మంచి సదుపాయములు, కమీషను పద్ధతులు గలవు.
22 సం॥ అనుభవం. నమ్మకమైన గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును.
అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.
చరకతైలము 5 అర్థపావు రూ॥ 1
ఏజంట్లు:
ఒంగోలు - యూనియన్ మెడికల్ స్టోర్సు, కర్నూలు - నేషనల్ మెడికల్ హాల్.

నవయౌవనము
ధాతుపుష్టికి, శారీరశక్తికి రసాయనవిలాసిని యుక్తమైనదనుట పర్యాయపదమైన ఎల్లరకును దాంపత్యజీవితమున ఆనందము కలిగించును. డబ్బారు 1. మదనమంజరి ఫార్మసీ, 184 సైదాపేటరోడు, మద్రాసు.
దొరకు చోటు:—రవలక్ష్మీ అండ్ కో.
కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు.—లాంబే ట్రేడింగు కంపనీ.
తాడికొండ.—నేటివు డాక్టరు పొదలాలుగారు.
రేణాడు.—సూర్యప్రకాశం అండ్ సన్సు.
భీమవరము—లేటర్ తి వాచాయణమూర్తి & సన్సు,
అనంతపురం—సైదా సాంబయ్య జాగీరుదారు.

గర్భనిరోధము
"రహత్" మూడు దినములు వాడిన జీవితమున్నంతకాలము గర్భోత్పత్తి బాధనుండి విముక్తులను చేయును. గ్యారంటీ పత్రముతో సహా ఖరీదు 5-8-0. 10 పిల్లింగులు.
Dr. S. H. KHAN, 42, A. P. Church gate St Fort, Bombay. Phone 21343

"సినిమా పైత్యం"

నూటికి అరవై మంది ఏ విషయాన్ని గురించీ స్వతంత్రంగా ఆలోచించలేరనేది నిర్వివాదాంశం. వీళ్లను ఎవరో ఒకరు ముక్కుపట్టుకు నడిపిస్తూంటేనే గాని ఎటూ పోలేరు. ఇతర్లను ముక్కుపట్టుకు నడిపించటానికి ఇచ్ఛా ఉత్సాహాలు కలవాళ్లు నాయకులనబడతారు. ఈ నాయకులు దైవాజ్ఞతో ప్రజాహితం కోరినట్టయితే ఈ గొర్రెలమందయోగం బాగుం దనుకోవాలి. లేదా హిట్లరునాయకత్వంకింద జర్మనీవలె.

నాయకుడి జాతకాన్ని బట్టి అతడి నాయకత్వంకింద పైన చెప్పిన 60, 70 సంఖ్య 99, 100 దాకాకూడా పెరగవచ్చు.

ఇటీవల మనదేశంలో సినిమాద్వారా ఉన్మాదం వ్యాప్తి చెందినట్టు మరి దేనిద్వారానూ వ్యాప్తిచెంది వుండలేదు. కాంగ్రెసు ఉద్యమమూ, కమ్యూనిస్టు ఉద్యమమూ, ఉన్మాదాన్ని పెంచినట్టు భావించేవాళ్లున్నారుగాని ఈ ఉద్యమాల ద్వారా పిచ్చివాళ్లతోపాటు కొందరు జ్ఞానులుకూడా తయారయినా రనుకోవటానికి కవకాశం ఉంది. కాని సినిమాద్వారా జ్ఞానులు తయారయినట్టు భావించటానికి చీమతలకాయంత ఆధారం లేదు. గాని అనేకమందికి మతిపోయిం దనుకోవటానికి బోలెడంతసాక్ష్యం ఉంది.

సినిమా తారలు

సినిమాతారలను తీసుకోండి. వీళ్లు పాపం మూములుమనుష్యులు. వీళ్లల్లో చాలామందికి నటించటంగాని, పాడటంగాని, ఆఖరుకు వాచకంగాని రాదు. నటులకు స్టేజిమీదికి రావటం తప్ప గత్యంతరం లేకపోయినట్టయితే వీళ్లు నటనజోలికే వచ్చి వుండరు. అటువంటి పరిస్థితిలో సినిమా వచ్చింది. వీళ్లందరికీ నటులయ్యే అవకాశం యిచ్చింది. వీళ్లను తోసి, రాపాడి, కత్తిరించి, అతికించి, దాచి, బయట పెట్టి నానాగోలా చేసి ఆకర్షవంతంగా చేసే ఏర్పాట్లన్నీ ఉపయోగంలోకి వచ్చినై. వీళ్లను చూడగా లక్షలాదిజనం ఎదట ప్రదర్శించే సాధనాది సౌకర్యాలూ ఏర్పడినై. వీళ్ల నటనాకౌశలాన్ని రసజ్ఞతలేని గొర్రెలమంద హర్షించి, వీరిగానాన్ని ఆస్వాదించింది. సంతోషమూ, ఆనందమూ, పారవశ్యమూ, పైత్యమూ ఒకదానిమీద ఒకటి ప్రకోపించి ఆకాశం ఎత్తు తరంగాలు లేచి దేశాన్ని చుట్టుముట్టినై. ఆకెరటాలమీద మనతారలు లెండు తేలినట్టు తేలి ఆతారాపథాని కంటుకుని పోయినారు. వాళ్ల నని తప్పలేదు. వారి దీనస్థితికి వారు బాధ్యులు కారు. వారిస్థితిలో ఉంటే మీరూ నేనూ సరిగా వారల్లేనే ఉంటాం. మన ఫొటోలు నందల లెక్కన పత్రికల్లో పడుతూ, ఏగోడమీద చూసినా మన బొమ్మే మన పేరే అవుతూ, మనని తెర మీద చూసి తన్మయులైనవాళ్లు మనకు నిత్యయూ ఉత్తరాలు రాస్తూ, పత్రికానిలే ఖరులు మన కటాక్షవీక్షణాలకోసం ఒకరితో ఒకరు పోటీచేస్తూ, మనని ఇంటర్వ్యూలకోసం ప్రాధేయపడుతూ, మనని బుక్ చెయ్యటానికి ప్రొడ్యూసర్లు ఎగబడుతూ, మనకు అర్థం లేనికట్నాలిస్తామని వస్తూవుంటే—మనకూ మతి పోతుంది; ఆత్మజ్ఞానం నశిస్తుంది; ఎవరిదగ్గిర ఏం వాలకం పెట్టాలో తెలీదు; అహంకారమూ వినయమూ ఏయేపాళ్లల్లో కలగలుపు చేసి వాడాలో తెలీదు; మనం నిజంగా గొప్పవాళ్లమో, లేక ప్రపంచం మనని అనుకున్నదో తెలీదు...

కేవలం పైత్యప్రకోపం కొద్దీ

సినిమా ఫొటోలను తీసుకోండి. సినిమా రాకపూర్వం నటులను చూసి తన్మయత్వం చెంది ఆరాధించినవా రున్నారు. అయితే అప్పట్లో వాళ్లు తా మారాధించిన నటుల యొక్క గొప్పతనం వివరించే తెలివితేటలు తమలో ఉన్నట్టు భావించలేదు. ఇప్పుడట్లా కాదు. సినిమాపైత్యం తల కెక్కి ఏ సెకండుషోరం చదివే కుర్రాడో తన ప్రియతమతారకు, ఆతార తన హృదయంలో రేకెత్తించిన భావాలను గురించి రాసేస్తాడు. లేదా, ఫలాని తారామణి చుట్టు కొలత ఎంత ఉంటుంది అని ఏ పత్రికో ప్రశ్న వేసి సమాధానం చెప్పించుకుంటాడు. దానికీ సమర్థకలేనివాడు తన అభిమాన తార తాలూకుఫొటోలు దొరికినన్ని సంపాదించుకొని తలకింద పెట్టుకుపడుకుంటాడు. అయినా ఈ సాహసం ఆత్మస్వాతంత్ర్యం ప్రకటించటాని కని కాదు—కేవలం పైత్యప్రకోపంకొద్దీనే!

న్యూయార్కులో ప్రదర్శింపబడుతూవున్న అరేబియన్ నైట్సులో సాబూ, షెహరజాద్

మన సినీఫానుల ఉన్మాదం కొలవటానికి నమ్మకమైన కొలతబద్దలు సినిమాపత్రికలు—అందులో మళ్లీ ప్రత్యేకించి ప్రశ్నోత్తరాలు ప్రకటించేవి.

ఈ పత్రికలు ఒకప్పు డింగ్లీషులో మాత్రమే వెలిసినై. కాని ఇప్పు డన్ని భాషల్లోనూ ఉన్నై. వీటిలో ఉండే సంస్కారం తెలుసుకోవాలంటే ఏ ఒకసంచిక తీసినా తెలిసిపోతుంది. వీటిప్రచారం ఎన్నెన్ని వేల కాపీలలెక్కన ఉన్నదీ తెలుసుకుంటే ఈ సంస్కారం ఏలెక్కన ప్రచారమవుతున్నదీ తెలుస్తుంది. ఈ పత్రికల సంఖ్యా, వీటి ప్రచారమూ ఆరోజుకారోజు — కాగితం కరువులోకూడా — పెచ్చిపోతున్నప్పటికీ — జనానికి చిత్రాలు చూడటలోం అభిరుచి చెడ్డుతున్నట్టు లేదు, ఏమాత్రమో తగ్గకున్నట్టుకూడా ఉంది "మనచిత్రాలు బాగుపడాలంటే" అనే శీర్షికతో ఎన్ని వ్యాసా లచ్చపడినా చిత్రనిర్మాణంలో కూడా క్షయమే అధికంగా కనిపిస్తున్నది. తెలుగులో సారథీపిలిమ్సు లగాయతు హిందీలో న్యూథియేటర్సువరకూ నానాటికి తీసినట్లు నాగంభొట్లూ అంటున్నై, ఫిలింకంపెనీలు.

సినిమాపత్రికాసంపాదకులు అదోజాతి. "మనిషిలో గొప్పతనం అనేది ఉంటే, అది ఏశాఖలో అయినా రాణిస్తుంది...పేక్సిపియరు గొప్ప నాటకకర్త కాకపోతే, అవసరపడితే గొప్పయోధుడయి ఉండేవాడు" అనే ధోరణిలో కార్లయిలు వెనక అన్నాడు. కాని అది శుద్ధ అబద్ధం. ఎందుకూ కొరగానివాడు, అన్నివృత్తులలోనూ చచ్చేట్టు దెబ్బతిన్నవాడు గొప్పసినిమాపత్రికా సంపాదకుడు కావచ్చు.

సినిమాపత్రికల ఉద్దేశం జనబాహుళ్యానికి సినిమాప్రపంచంతో సంబంధం కలిగించటం. కాని ప్రశ్నోత్తరాలలో సంపాదకు లెంతసేపటికీ ప్రశ్నలు వేసేవారికి, 'మీరు వొట్టివెధవలు. సినిమాప్రపంచమంటే అదోస్వర్గం. మీరు దాన్ని మా పత్రికద్వారా చూడవలసినవాళ్లేగాని ఆచాయలకు వస్తే మిమ్మల్ని పెడపట్టుకు గుటుతారు' అని సూచిస్తూంటారు. మన తెలుగు పత్రికల్లో—సురింతే నాజూకుగా "మీ మొహం", "మీకు బుద్ధి ఉంటే" "నోరు మూసుకోండి," "అఘోరించండి" అనే మాటలు జోరుగా దొర్లుతూ ఉంటై ఇటువంటి మాటలు అనిపించుకోవటం ప్రశ్నలువేసేవారికి—వాళ్లు యథార్థ వ్యక్తులైతే—చాలాయిష్టమనుకోవలిసి ఉంది. ఆప్రశ్నలూ సమాధానాలూ చదివేవారి అభిరుచికి అటువంటిసమాధానాలు రుచిస్తవను కోవలిసి ఉంది.

ఈపత్రిక లెన్నివేలసంఖ్యలు అమ్ముకున్నాయో అన్ని వేల మందికీ ఒక్కసారి మతిపోయిందా? ఇంత ఆత్మాభిమానం లేని వాళ్లు ఇంగ్లీషు చదువుకున్నవాళ్లల్లోకూడా ఉన్నారా? (ఇంగ్లీషుచదువు ఆత్మాభిమానాన్ని పెంచుతుం దని కాదు. అసలే నిరక్షరత ప్రబలిన మనదేశంలో ఇంగ్లీషు చదివిన అల్పసంఖ్యాకులు సంస్కారం జాస్తిగా ఉన్న కొద్దిమందిలో అధిక సంఖ్యాకులుగా ఉన్నా రనుకోవచ్చుగద!) ఈసంశయం నివారణకావాలంటే సినిమాపైత్యం మనని ఏస్థితికి తెచ్చిందీ అర్థంచేసుకోవాలి.

ఇంకా తీసుకోవాలంటే ఎందరయినా ఉన్నారు.

సినిమాలో చేరటానికిగాను చేసే ఉద్యోగాలు వదిలి, ఇళ్లు వదిలి, పెళ్లాంపిల్లల్ని వదిలి, మానాభిమానాలు వదిలి పట్టణాల్లో అష్టకష్టాలూ పడే వేలసంఖ్యాకులను తీసుకోండి.

ఒక్క చిత్రం తియ్యటానికిగాను యావత్తుఆస్తీ తాకట్టు పెట్టి తెచ్చి, అందరిచేతా తిట్లుతిని, అన్ని రకాల అవ్యాయాలూ చేసి చివరకు నెత్తిన గుడ్డవేసుకుని అజ్ఞాతవాసం చెయ్యబొయ్యే ప్రొడ్యూసర్లను తీసుకోండి.

చదువు సంధ్యలకు స్వస్తిచెప్పి సినిమాతారలను గురించి కథలు చెప్పుకోవటం జీవితాదర్శం చేసుకున్న కాలేజీవిద్యార్థులను తీసుకోండి.

సినిమాప్రపంచానికి చెందిన ఏ అంశమన్నా తీసుకోండి!

ఇది పైత్యం కాకపోతే యిక పైత్యమంటే ఎట్లా ఉంటుందని అడుగుతున్నాను.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

గాంధిజీ ప్రాయోపవేశము

శ్రీ యన్. ఎ. మావ్‌లంకర్

(మాడరన్ రివ్యూ)

కేవలం కొన్ని నెలలేగడిచాయి గాంధీజీ ఉపవాసాన్ని విరమించి. ఆనాడది ఒక మహోత్సవదినం. కోట్లకొలది ఇండియనుప్రజల హృదయాలు సమస్తజీవన ప్రదాతకు ఆయన మహోకారుణ్యానికి గాను నతమస్తకములతో ధన్యవాదము లర్పించినవి.

కార్యనిపాతాలూ, కడగండ్లూ, విప్లవాలూ ఈ దౌర్భాగ్యపుకాలంలో మనకు దైనికాహారాలుగా పరిణమించాయి. ఆ కారణంచేతనే కాబోలు గాంధీజీ ప్రజలకు ప్రయోగించిన ఆమోఘమైన ఔషధంకూడ పనిచేయకుండా వ్యర్థమైపోయింది. అది వకశక్తివంతమైన సర్వౌషధి; రోగికిరోగం కుదర్చలేనియెడల వైద్యుని ప్రాణాలనే హరించుకొనిపోయేది. ఈక్షణాని కాముప్పు తప్పిపోయింది; అందులకు మనం కృతజ్ఞులము. కాని జాతీయజీవితంలో అది ఎప్పటికీ మరవరాని యట్టి దురంతం. 1870-71లో జరిగిన ఫ్రాంకో-ప్రష్షియను యుద్ధానంతరం ఫ్రాన్సదేశం ఆల్సేసులో రైను ప్రాంతాన్ని పోగొట్టుకొన్నప్పుడు ఒక గొప్ప రాజకీయ చేత్త "దానినెల్లపుడూ మనసం చేసుకొంటూ వుండండి కాని పైకి నోటితో ఉచ్చరించవ"ద్దని తన దేశీయులకు సలహానిచ్చాడుట. మనఃగూడ మరచిపోకుండా వుండటానికి గాను గాంధీజీ ఉపవాసమనందలి భావార్థమును స్మరించుకొందాము, మన పరిపాలకుల నిమిత్తం, మననిమిత్తం, స్వయం గాంధీజీ నిమిత్తం, సర్వసాధారణ మానవజాతి నిమిత్తమూనూ.

ప్రభుత్వాధికారులు తామవలంబించిన నీతి విశుద్ధమైనదని విజయపూర్వకంగా సమర్థించుకోవచ్చు. ఎవరైనా ఇట్లాంటి ఊహా చిత్రాన్ని పైతమూ నిర్మించుకోవచ్చు: దర్శిలు మహాశయుడు వెన్నువిరుచుకొని దుట్టతాగుతూ తిరస్కారముద్రతో "నేను నీతో అట్లా చెప్పలేదా" అని అంటున్నట్లూ, తన బృహదాకారముపై నీటుగా ప్రేమదృష్టినిసారించుకొంటూ నెమ్మదిగా కొలిచినట్లుగా లాడ్జర్లయివు విషయంలో లార్డ్ వావెల్ అంటూ దిగాలా సభకు అధ్యక్షపదవి వహించేటందుకు నేను రాజుగారి ప్రధాన మంత్రిత్వం స్వీకరించలేదు." అని అంటూన్నట్లునూ, (ఊహాచిత్రం నిర్మించుకోవచ్చు). ప్రధాన సచివుడు ఈ విజయానికి ఉబ్బి తబ్బిబ్బు లవుతూ వుండవచ్చు. ఇండియా విషయంలో ఆయన మనస్సులో వకటి చెట్టుకొని బయటికి వేరొకటి ఎప్పుడూ చెప్పివుండలేదు. చాలాకాలము క్రిందటనే ఆయన గాంధీజీపు మీద యుద్ధాన్ని ప్రకటించారు. (ఇటీవలనే సాక్ ఫ్రాన్ సిస్కోలో ఉపన్యసిస్తూ లూయీ ఫిషరుగారు ప్రకటించిన వాక్యాలివి పరికించండి): "నిజంగా గాంధీజానీ, అది పేటికైతే బాసటవుందో వాటి నన్నింటినీ గట్టిగా చిక్కించుకొని అడ్డగ్రక్కి అంతేముందించి తీరాలి అంతానికి." ఈయన అధిక్షేపించినది మహోన్నతపదం; సహజంగా దేనిని తలచుకొంటే దానిని చేయవచ్చు; అట్టి ఈయన గాంధీజీపు విధ్వంసనమే తన ప్రధాన కర్తవ్యాలలో ప్రథమ మైన దానినిగా స్థిరపరచుకొనియున్నారు. ఏ మాధానాలలోగాని అర్థదాటు అంగీకారాల్లోగాని, శాంతిని నెలకొల్పుకొనే నీతివిధానాల్లోగాని ఈయన కెట్టి నమ్మకమున్నట్లూ గన్పించదు. కఠినకర్కశ (Die-Hard) కన్సర్‌వేటివంటా రీయనను. ఈ కఠిన కన్సర్వేటివజుకుల్ల కలిగే గొప్ప లాభ మేమిటనగా దానిని దిట్టంగా అదిమిపట్టుకొనికూచుంటే దానంతటదే అభివృద్ధి నొందుతూపోతుంది. గ్లాడ్‌స్టన్ ప్రధాన మంత్రిగారు పింఛనుపుచ్చుకొని వెళ్లిపోయిన పిమ్మట ఇరువదిసంవత్సరాల ఇరువగొలుసుల ప్రభుత్వాన్ని ప్రసాదించారు బాల్ఫరు ప్రధానమంత్రిగారు అయిరిషరోగానికి చికిత్సగా. అమందే ఇప్పుడు ఇండియాకూ ఫాయదా, మంగు. చర్చిలుగారు ఆత్మసంతృప్తికరమైన మందహాసము వెలార్చుకొంటూ సామ్రాజ్యపు ఛాయాబింబాన్ని గట్టిగా తమ ఉదరానికి హత్తుకొందురుగాక. ఇండియనులను మసిపూసి మారేడుకాయ చేయడంలో ఇంతకౌశల్యంగా ఇదివర కెవ్వరూ విజయాన్ని పొందియుండలేదు. స్థితిగతులు కూడా ఆయన సల్పినదంతా యుక్తమే అనిరుజువు పరిచాయి. ఇంతటి ధైర్యంతోటే ఇండియాలో దమన దుర్నీతిని అవలంభిస్తూ బయటంతటా 'స్వేచ్ఛ' అంటూ డప్పువాయించుకోడానికి వారికి మాండేటు అధికారాన్ని పైతం ప్రసాదించా యని చెప్పవచ్చు ఈస్థితిగతులు.

2

జాతికి తూనిక తగిలింది; కాని సరిమూగలేకపోయింది (పడిరాయితో). జాతీయచరిత్రలో ఇదివరకే కొలమందుగాని అనుభవించి యెరుగని ఘోరావధీరులయిన ముప్పురు ఇండియా పుత్రులు మానాన్ని పొందింది (మనదక్క - ఇద్దరే కానిండు - వారిలో నొకరు పోయిన గౌరవం మరల రాబట్టుకోవలెనని ప్రయత్నించారు; మానవజాతి యెడల గావింపబడుచున్న ఘోరపాతకానికి తోడ్పడుటకు తిరస్కరించారు కాని-తక్కిన వేలకొలది ఈ వ్యక్తులలోగాని సంస్థలలోగాని-ప్రార్థనలు గావించి టెలిగ్రాములు కొట్టిన వారిలో ఒక్కరైనా ఎట్టి ప్రతినలుబూనడానికి సాహసించలేదు. ఇంతటి డిమాండుకు ఇంతటి అకర్మణ్యత ఎప్పుడూలేదు. తాపసమానసికతత్వం మనల నెంతగా లోగొన్నదీ ఈ వకక్క ఘటనవల్ల ఊహించుకోవచ్చు: మన ప్రఖ్యాత న్యాయశాస్త్రకోకోవిదులలో వకరు రానున్న మహానర్థమును శాంతంగా భరించడానికి దేశీయులందరూ తయ్యారై వుండవలసిందని సలహానివ్వడం తప్ప అంతకంటే నేమిచేయుటకు ఆయనకు చేతగాలేదు. ఇంతటి దేహాభిమానివేశం మనస్సులో పెట్టుకొని పరమాత్ముని పారదోలి, సైతానుకు బానిసలుగా నుండటానికీ, మురికిలో మునిగి తేలుతూ వుండగల సౌకర్యం సంపాదించుకోడానికీ, గుడ్డపేలికలను బిరుదుచిహ్నాలుగా అలంకరించుకోడానికీ, కుక్కలా సపారవేసిన మెతుకులమీద బ్రతకడానికీ సమ్మతించాం.

బలహీనత మానవ స్వభావమే కాని దానినే బలంగా ఆపాదించుకోడం మహానికృష్టమైన పని. అల్పుడులైన రాజకీయ కాంక్షలవల్ల అంధులై గొప్పగొప్ప ప్రజా సంస్థల నాయకులు గాంధీజీగారి ఉపవాసములో రాజకీయమోఘత్వాన్ని తప్ప(అంటే ఇదివరకే రాజకీయాభివృద్ధిని కుంటుపరిచే విధానమనిదప్ప) అంతకు మించి దేనినీ కనిపెట్టజాలకపోవడం మహాదుఃఖకరమైన విషయం. తనకు దానే నాయకుడని పేరు పెట్టికొన్న ఒక పెద్ద మనిషి గతించినప్పుడూ సన్మార్గ గాము లెటుపోయినా నవుడూ సన్మార్గ గాము లెటుపోయినా ద్వేషమూ, స్వార్థపరత్వమూ, సాంఘికకలహములనే పాడుగోడలతో జీకొని తలలు పగులగొట్టుకోవలసి వచ్చినవుడూ, సత్యాగ్రహియను వానికి వేరొండు ఉపాయ మేదీ లేదు. సహజతారా సౌందర్య సంశోభితమైన సత్యసందర్శన సౌభాగ్యము గాంధీగారికున్నది. ఆ ఛాయాబింబ బలాత్కరణ శక్తి ఎంత ద్రవిత్వమైన దనగా ఆయన సమస్త బహిఃకాలనూ కాలదన్ని పారవేసి ఆకాశరేఖను వెన్నంటి పోకమానరు, రెండువేల సంవత్సరాలక్రిందట ఏసుక్రీస్తు మానవజాతి కోసంక్రాసుమీద ప్రాణాలను వదిలాడు. నిక్కమైన సత్యాగ్రహిగూడా అట్లే చేయడానికి సంసిద్ధుడైఉండాలి. అట్లు గావించుటచేతనే వతడు శాశ్వత సౌఖ్యధామాలను ప్రవేశింపగలిగేడు.

ఇంతవరకీ ప్రశ్న వైయక్తిక దృష్టితో కేవలం గాంధీజీకి మాత్రమే చెందుతుంది. కాని దీనికి వేరొండు దృష్టికూడా వున్నది; అది సర్వసాధారణంగా మానవులకందరికీ చెందినది. దాని విషయంలో గాంధీజీ చాలాజాగ్రతగా ఆలోచించి వుండాలి. గాంధీజీ సత్యాహింసలను రాజకీయ స్వేచ్ఛకు అతీతంగాపై యెత్తువుంచడం అత్యుత్తమైన విషయం. తన సత్యశియమాల కనుగుణంగా జీవితంగడపవలెనని తల పెట్టుకొన్న పురుషుని భావాలకిది తులదూచినట్లు పరిపోతుంది. కాని రాజకీయ స్వాతంత్ర్యం పొందకుండా సత్యాహింసల ప్రాణం నిలువనేరదని ఆయన ప్రజలకు బోధించినట్లో తక్షణమది వారికందరికీ ఆవలంబింపవలసిన కర్తవ్యంగా పరిణమిస్తుంది. మొట్ట మొదలుగా విదేశీయభారం తొలిగించుకొని స్వేచ్ఛను పొందటానికి గాను ప్రజలు తమశక్తులనన్నింటినీ కేంద్రీకరింపవలసి వస్తుంది స్వాతంత్ర్య సంపాదనకు సత్యాహింసలు రెండే తగినవా ధనోపాయములని బోధించినప్పుడు అందు నిమిత్తం ప్రజలుచేసే ప్రయత్నం భగ్నంకావడమే దానిని నొసటగ్రాసి వున్నదం టే, ఆ మహాకార్య నిర్వహణాని కా సాధనోపాయాలు ఉచితమైనవి కాకపోవడంచేత కాదు; కాని అది దానికంటే ఎంతో ఉత్కృష్టకోటికి చెందినది కావడంచేత. చరమ ఫలితాన్ని అతిగా పరిణమింపజేసేది. అనంతశక్తితో ఏకీభావం పొందివుండటం సేర్చుకొని, స్వేచ్ఛను అనుభవిస్తున్న సమయంలో సందేహాస్పదములైన తుచ్ఛాధికారాలవల్ల కలిగేలాభాలతో ప్రయోజన మేమిటి? జడవాదాన్ని బునాదిగా పెట్టుకొని మార్క్సిస్టులు సామ్యవాది సంఘమును స్థాపించడానికి ప్రయత్నించడంలోనూ ఇటువంటి దోషమే వున్నది.

గాంధీజీ ఉపవాసంయొక్క అంతర్భావం సర్వసాధారణంగా మానవకోటి కంతకూ చెందే దని తలపోసేయెడల ఈ అంతిమ విషయానికిబరితే బలం సమకూర్చినట్లవుతుంది. రాజకీయ సాస్వాతంత్ర్యం ప్రపంచమంతటి సమస్తవస్తువులకంటే విలువైనదని భావించినచో దాని కొరకు ఇండియాలో పోరాడరాదని ఎవ్వరూ చెప్పజాలరు. స్వాతంత్ర్యప్రాప్తికి ఉపయోగించవలసిన సాధనోపాయాలు ఫలితాలకంటే ఎక్కువఫలితములోనివనీ, లేక వేరేవిధమైనవనీ అందువల్ల మనోరథపూర్తిని గావింపజాలవనీ అంటారు. హిట్లరుయొక్క నూతనవ్యవస్థా, జపానుయొక్క కో ప్రాస్పరిటీ లీగూ, తుచ్ఛములైన క్రూరనిరంకుశత్వాల అవతారములని భావించుకొందాం ఒక్కక్షణం. అదేవిధంగా మిత్రజాతులు లేశమాత్రమైన సామ్రాజ్యకాంక్ష లేకుండ, ఇతరజాతులవారిని కొల్లగొట్టే బుద్ధిలేకుండ, వర్ణద్వేషములతో ప్రమేయం లేకుండ, అవ్యవైన స్వేచ్ఛకోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నవని భావించుకొందాం. కాని మిత్రవర్గం వారు న్యాయధర్మమే అంతిమ విజయానికి జవాబుదారీ యని విశ్వసించటం లేదు. గొప్ప గొప్ప సేనానివహులుండే భగవంతుడు అండగాఉండై యున్నాడని వీరందరి నమ్మకం. ఇందువల్ల తేలుతున్న విషయ మేమిటనగా వీరందరూ ఒకే విధమగు ఫలప్రాప్తికిగాను, ఒకేవిధమైన సాధనోపాయాలతో పోరాడుకొంటున్నారు. కాని వేరు వేరు పేర్లను మాత్రం కల్పించుకొన్నారు. ఆరంభికదశయందలి క్రైస్తవులు ఆధ్యాత్మిక మూల్యాన్వేషణములకు గడగినలాగు విజయానంతరం మిత్రజాతులు బ్రిటిష్ సామ్రాజ్యంవీడుకొనుటలోనూ, అమెరికా ఆర్థిక సార్వభౌమత్వం పరిత్యాగం చేయుటలోనూ అసలైన స్వేచ్ఛ ఇమిడియున్నదని గ్రహించినచో తప్ప మొత్తంమీద సమస్తమానవకోటిని దృష్టియందుంచుకొని చూచినచో వీరిలో ఎవరు గెలిచినా ఒకటే.

కాబట్టి మానవకోటి మొత్తంమీద అభ్యుదయము నేదివకభ్రమలేక కొరిదిదయ్యం వంటిది. మానవులు అభినివేశపూరితులై దానిని తీర్చుకొనుటయందే మగ్నులై యున్నంతకాలమూ సంఘర్షణలు తప్పవు. వారివారిఅభిప్రాయాల కెటువంటి సుందరములైన నామధేయములనైన పెట్టుకొందురుగాక. పోరాటాలూ, సంఘర్షణాలూ, దౌర్జన్యాలూ, ఆయుధములప్రాణాంతకాయుధాలూ ప్రభావంగా పెట్టుకొని ఆప్రకారం వారి ఇచ్ఛాపూర్తిని గావించుకోడమే ప్రపంచమందలి సర్వవార్తాజాలములన్నింటినీ సరిసమానంగా, న్యాయపూర్వకంగా పంచుకోడమని ప్రతినాయూ భావిస్తున్నాను. భౌతికదేహావశ్యకత లన్నింటినీ తృప్తికరంగా నెరవేర్చుకొంటేనే తప్ప ఆధ్యాత్మికవిజ్ఞానం కలుగజాలదని వీరి ఘోష. కడుపునిండితేనే మానవుకు భగవంతునిదర్శించగల్గడం అని. ఇట్టిధోరణిని ఇచ్ఛాపూర్తియే తమ ప్రయత్నాలద్వారా లభింపగల ఫలితమని దానిని వెన్నంటి పోతూవుండేయెడల ప్రపంచంలో శాశ్వతమైన శాంతీ, అభ్యుదయమూ సాధ్యములు కాజాలవనుట నిశ్చయం. పైకి విపరీతంగా కనుపడిన అనుభవమన్నగాక నిజానికి వీరి ఆదర్శములంగల మూలవిభేదాలే వీరికి శాశ్వత శాంతిని చేకూర్చునవీ, వీరి అభ్యుదయానికి వదనమియ్యగల్గినవీనీ. అందుకే పరిసమానమైన మానవాదర్శమేదనగా భిన్నభిన్నజాతులకు భిన్నభిన్నపదార్థములు లభించి వాటివలన వారికి ఆమోఘమైన సంతృప్తికల్గడం. అందు నిమిత్తం ప్రయత్నించడంలో ఎట్టి సంఘర్షణలనైనా ఆపుదలచేసుకోవచ్చు. ఒక ఉదాహరణమిదీ అందుకు: ఒక గొప్ప సంఘానికి అభ్యుదయమంటే అనంతములయిన వాంఛలను బెట్టుకొని వాటినన్నింటినీ పరిపూర్తి గావించుకొనుటకు గావలసిన సాధనోపాయాలమీద అధికారం వహించి ఉండడమూ, అంత గొప్పదే యగు వేరొక సంఘానికి అభ్యుదయమనగా భగవంతుని కీర్తిపంకీర్తనమూ, దైహికబాధలను లెక్కచేయక ప్రపంచంలో శాంతినీ, మానవులతో సద్భావాన్ని నెలకొల్పుకోవడమూ.

యంత్రాలలాగు వారివారి దైనికకృత్యాల్లో నిమగ్నులయినారు. అన్నిరకాల మార్కెట్లూ మూతబడ్డాయి. పాపులూ, ఆఫీసులూ తల్పులువేశారు. సంస్థలకు గడియలుపడ్డాయి. కాని వ్యాపారం మాత్రం యథాపూర్వంగా దిడ్డికంతిగుండా జరుగుతూనేపోయింది. మహాత్ముని అనుయాయులనీ, వారి శిష్యులనీ బాహాటంగా చెప్పుకొనేవారిలో అనేకులు ఎక్కడవుంటే అక్కడినుంచి బయలుదేరి విచారంతో అటుఇటిల్లీకీ, ఇటుపూనాకూ పరుగులు తీశారు. కాని అంతటి దుఃఖవిహ్వలులైకూడా స్వంతవ్యాపారాన్ని గురించి జాగ్రత్తపడుతూనే వచ్చారు. వారి మిల్లులూ, వారి కార్ఖానాలూ మామూలు ప్రకారంపనిచేస్తూనే వచ్చాయి. ఒక్కనాడైనా ఈబూర్జ్వాలు సువర్ణ సుమార్చనం మానుకోలేదు. ఆహా! సఫలులేశాం, తీర్మానాలుచేశాం, ఆయనను విడిచిపెట్టవలసినదని వెర్రెత్తినట్లు తంతులు గొట్టాం, ఆయన జీవితానికి ప్రార్థనలు చేశాం, కాని విశ్వాస హీనులనూ, సద్భావశూన్యులనూ, భగవంతుడు సైతమూ లెక్కగొనడు. ఆయన ధీరులయిన ముప్పురు ఇండియా పుత్రులు నికీ స్వీకరించారు; ఇండియా వాన్నిజీవనాశనంచేశారు. జన్మహక్కులకు బదులుగా తుచ్ఛజీవితాన్ని పెంపొందించుకోడానికీ, సిగ్గూ బిడియంలేని సుఖజీవనం గడపడానికీ, అతినికృష్టదాస్యానికీ, హైన్యానికీ ఒప్పుకొన్నారు (ఇండియనులు). ఇండియా దేశపు శ్రేష్ఠాతిశ్రేష్ఠ పుత్రరత్నం, ఇండియాయొక్క నిజమైన ప్రతినిధి, 'ఇండ్' అనదగిన సమస్త దేశముయొక్క మూర్తిమంతమైన తేజోరాశి, దానికీర్తి, మన కర్తవ్యతమానసీయుడు, ప్రియుడు, పరమపూజ్యుడు, మీదపడి మనలను ముంచడానికి వస్తున్న పాశ్చాత్యానాగరికతా తరంగాన్ని అరికట్టడానికి ప్రబలమైనశక్తి నుత్పాదింప ప్రయత్నించుచున్న లఘుశరీరి, అయిన మహాపురుషుని మనం లజ్జావిహీనులమై విడనాడాము, జూడాలు గావించిన పాపంవంటి నీచాతినీచమైన ఘోరపాతకాన్ని మనము మహాత్మునియెడల గావించాము.

భరింపశక్యంగాని ఆకస్మికచింతాభారం చేత మనముందరమూ అప్పుడు వొళ్లు తెలియకుండా పడిపోయినా మన్నమాట వాస్తవమే. పైకి అన్నివిధాలా జీవితాభిరుచి అపహృతమైపోయినట్లాగే కన్పించింది. స్త్రీ పురుషులందరూ కొన్నినెలలుగా గాంధీజీవర్తనము రూపుమాపిన మహాహంకారము లాగున్నదని